GHMC hmda TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
సోమవారం 08 -9-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# భూమికి రైతుకు మధ్య భావోద్వేగ అనుబంధం ఉంటుంది అది విడదీయలేనిది



- భూమి అంటే వ్యవసాయం ఒక్కటే కాదు,అది ఒక స్టేటస్
- త్రిబుల్ ఆర్ లో మునుగోడు నియోజకవర్గం రైతులే అత్యధికంగా భూములు కోల్పోతున్నారు
- ఓ ఆర్ఆర్ నుండి, త్రిబుల్ ఆర్ మధ్య అన్ని చోట్ల సమానమైన పొడవు ఉండాలి. కానీ మునుగోడు నియోజకవర్గం వరకు వచ్చే సరికి పొడవు తగ్గింది
- త్రిబుల్ ఆర్ లో భూములు కోల్పోతున్న నిర్వాసితుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా, కేంద్రమంత్రి ఘట్కరి తో మాట్లాడుతా
- అవసరమైతే మీకు న్యాయం జరగడానికి మీతో కలిసి పోరాటం చేస్తా
- త్రిబుల్ ఆర్ భూనిర్వాసితులతో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 07(క్రైమ్ మిర్రర్):** ఇటీవల త్రిబుల్ ఆర్ దక్షిణ భాగం అలైన్మెంట్ ను ప్రభుత్వం సూత్రప్రాయంగా ప్రకటించిన నేపథ్యంలో మునుగోడు నియోజకవర్గంలోని చౌటుప్పల్ నుండి మొదలవుతున్న త్రిబుల్ ఆర్ దక్షిణ భాగంలో భూములు కోల్పోతున్న రైతులు స్థానిక శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని నారాయణపురం మండల

మిగతా 7లో



## మునుగోడు నియోజకవర్గంలో ఏ ఒక్కరు కూడా కంటి సమస్యతో బాధపడొద్దు

- కంటి సమస్యతో బాధపడుతున్న వారికి కార్పొరేట్ వైద్యం
- ఇప్పటికే 7 విడతల్లో ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి 1116 మందికి ఆపరేషన్లు పూర్తి
- నియోజకవర్గంలో నిరంతర ప్రక్రియ గా కొనసాగుతున్న ఉచిత కంటి వైద్య శిబిరాల నిర్వహణ
- 8వ విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

5లో

## వసతిగృహాలలో ఉండే విద్యార్థుల ఆరోగ్యం పట్ల సిబ్బంది చాలా జాగ్రత్తగా ఉండాలి

- సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతివారం విద్యార్థినులకు సి.బి.పి టెస్టులు నిర్వహించండి
- జ్వరాల బారిన పడిన విద్యార్థులకు నయం అయ్యేంతవరకు ఇక్కడే చికిత్స అందించి ఆ తర్వాత ఇంటికి పంపించండి
- ప్రతి విద్యార్థినికి మొదట క్రమశిక్షణ అవసరం ఆ తర్వాతే చదువు
- ప్రతి విద్యార్థి వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలి
- మోడల్ పాఠశాల వసతిగృహ తనిఖీలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

4లో



## యూరియా కొరత..
# రైతులకు వ్యథ

- సాగు విస్తీర్ణంపై అంచనా వేయని అధికార యంత్రాంగం
- కృత్రిమ కొరతతో పెరిగిన యూరియా ధర
- అధికారులు స్పందించకపోతే ఆందోళనలు తప్పవు : గుజ్జుల శంకర్

**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి:** కాంగ్రెస్ సర్కారు నిర్లక్ష్యంతో పంటలు నష్ట పోవాల్సిన దుస్థితి ఏర్పడింది, పంటలు సాగు చేసి నెల రోజులు గడుస్తున్నా సకాలంలో యూరియా చల్లక పైరు ఎదగడం లేదు.. దీంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మిగతా 7లో



# 2.70 లక్షల విగ్రహాల నిమజ్జనం

- రెండ్రోజుల పాటు కొనసాగిన నిమజ్జనాలు సిబ్బందికి మేయర్, కమిషనర్ అభినందన
- పారిశుధ్య కార్మికుల సేవలకు ప్రత్యేక ప్రశంస
- ఏకధాటిగా 40 గంటల పాటు నిమజ్జనం
- ఊరేగింపులో ఐదు కేసులు నమోదు సిటీ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్

2లో

# ప్రజా సదస్సును జయప్రదం చేయండి

**- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు: ఎండి జహంగీర్**

**చౌటుప్పల్, సెప్టెంబర్ 07, (క్రైమ్ మిర్రర్):** ఈ నెల 9న తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా జరిగే ప్రజా సదస్సును జయప్రదం చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జాహంగీర్ పిలుపునిచ్చారు. చౌటుప్పల్ మండల కేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో ఆదివారం ఆ పార్టీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జహంగీర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఈనెల 9న తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా భువనగిరి పట్టణ కేంద్రంలోని దివ్య ఫంక్షన్ హాల్ లో ప్రజా సదస్సు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లడం కోసమే ప్రజా సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బూర్గు కృష్ణారెడ్డి, మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, జిల్లా కమిటీ సభ్యులు రాగీరు కిష్టయ్య, చింతల సుదర్శన్, బోయ యాదయ్య, పొట్ట శీను, బోదాస్ వెంకటేశం, జక్కిడి దేవేందర్ రెడ్డి, మీసాల శీను, ఎలమల సంజీవ, చెరుకు లక్ష్మమ్మ, కొంతం




శ్రీనివాస్ రెడ్డి, జక్కిడి రమణారెడ్డి, గుండ్ల మహేష్, రత్నం శ్రీకాంత్, నేరడు మహేష్, బాలగోని బాలరాజు, జంగయ్య, పలసం శంకరయ్య, కంచర్ల రాజు, బాలం నరేష్, ఎల్లయ్య, శంకరయ్య, బాలరాజు, పెంటారెడ్డి, అంజయ్య, జక్కిడి బాల్ రెడ్డి, బద్దం అంజయ్య, శేఖర్, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 2.70 లక్షల విగ్రహాల నిమజ్జనం

గ్రేటర్ హైదరాబాద్‌లో చెదురు, ముదురు ఘటనల మినహా గణేశ్ నిమజ్జన కార్యక్రమాలు రెండు రోజుల పాటు కొనసాగాయి. ఆదివారం ఉదయం కల్లా నిమజ్జన ప్రక్రియ పూర్తి కావాల్సినప్పటికీ ..పోలీసులు, జీహెచ్ఎంసీ అధికారుల సమన్వయ లోపంతో క్రేన్ల వద్ద జాప్యం నెలకొనడంతో వాహనాలు బారులు తీరాయి. వందల సంఖ్యలో ట్యాంక్‌బండ్ వైపు సాగడంతో సాయంత్రం కల్లా పీవీ మార్గ్ వైపు వాహనాలు నెమ్మదిగా సాగాయి. రెండు రోజుల పాటు సాగిన నిమజ్జన ఘట్టంలో గ్రేటర్ వ్యాప్తంగా 2 లక్షల 70 వేల గణేశ్ విగ్రహాలను నిమజ్జనం చేసినట్లు కమిషనర్ ఆర్‌వీ కర్ణన్ చెప్పారు. ఒక్క హుస్సేన్‌సాగర్‌లోనే 23వేల గణేశ్ విగ్రహాల నిమజ్జనం జరిగినట్లు తెలిపారు. పకడ్బందీ ప్రణాళిక, పటిష్టమైన ఏర్పాట్లతో కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ఈ సందర్భంగా కమిషనర్ అభినందించారు. పారిశుధ్యానికి ప్రాధాన్యతనిస్తూ 15వేల మంది సిబ్బంది 24 7 క్షేత్రస్థాయిలో మూడు షిఫ్టులో విధులు నిర్వర్తించడంతో పారిశుధ్య నిర్వహణలో ఇబ్బందులు కనిపించలేదన్నారు. 72 కృత్రిమ కొలనులతో ప్రధాన చెరువులపై ఒత్తిడి లేకుండా, ట్రాఫిక్ జామ్‌లు లేకుండా, భక్తులు స్థానికంగానే నిమజ్జనమయ్యేలా చూడగలిగామని చెప్పారు. కాగా గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా గణేశ్ నిమజ్జనాన్ని ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించిన జీహెచ్ఎంసీ అధికారులు,సిబ్బంది, పోలీస్, విద్యుత్, హెచ్ఎండీఏ, హైడ్రా, రెవెన్యూ ,సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బందికి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, కమిషనర్ ఆర్ వీ కర్ణన్ అభినందనలు తెలిపారు. మహా నిమజ్జనం కార్యక్రమం సజావుగా జరిగేలా యంత్రాంగానికి తమ వంతు సహకారం అందించిన గణేశ్ ఉత్సవ సమితి సభ్యులు, మీడియా, ప్రజలకు మేయర్, కమిషనర్ కృతజ్ఞతలు తెలిపారు. జీహెచ్ఎంసీ యంత్రాంగం, ప్రభుత్వ శాఖలు చేసిన ఏర్పాట్లను, అధికారుల సూచనలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్లడంలో మీడియా క్రియాశీలంగా వ్యవహరించిందని ఇరువురు కొనియాడారు. శోభాయాత్రలో భక్తులు చల్లిన కాగితపు పూలు, సీఓ2 యంత్రాలు విసిరిన పేపర్ కాగితాలు రోడ్లపై కుప్పలు కుప్పలుగా పేరుకుపోయాయి. వీటిని పారిశుధ్య కార్మికులు రాత్రి, పగలు అని తేడా లేకుండా తొలగించడంలో విశేషంగా కృషి చేశారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికుల సేవలను మేయర్, కమిషనర్ ప్రత్యేకంగా ప్రశంసించారు. ఇప్పటి వరకూ 11 వేల అధిక టన్నుల వ్యర్థాలను సేకరించి ప్రాసెసింగ్ సెంటర్‌కు పంపామని చెప్పారు. గణేశ్ నిమజ్జన శోభాయాత్ర దాదాపు 40గంటల పాటు సాగిందని, ఈసారి కొన్ని విగ్రహాల ఎత్తు 40 అడుగుల కంటే ఎక్కువగా ఉండడం వల్ల శోభాయాత్ర కొంత ఆలస్యమైందని హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ అన్నారు. గణేశ్ నిమజ్జనం ముగింపు సందర్భంగా ఆదివారం తెలుగుతల్లి ఫ్లైఓవర్ వద్ద మీడియాతో కమిషనర్ మాట్లాడారు. గణేశ్ ఉత్సవాల మూడోరోజు నుంచి 11వ రోజు వరకు మొత్తం 1.40 లక్షల విగ్రహాలు నిమజ్జనం చేసినట్లు జీహెచ్ఎంసీ అధికారులు చెప్పారని, ఇందులో 1.20 లక్షల విగ్రహాలు బేబీ పాండ్స్, ఇతర చిన్న చెరువుల్లో నిమజ్జనమయ్యాయని వారు పేర్కొన్నట్లు తెలిపారు. పోలీసు శాఖ వారి ఆన్‌లైన్ ప్రక్రియ ద్వారా హైదరాబాద్ సిటీలో 12030 విగ్రహాలు నమోదయ్యాయని, ఇందులో ప్రధాన నిమజ్జనానికి ముందురోజుల్లో 7,330 విగ్రహాలు నిమజ్జనం చేశారని, మిగతా 4,700 ప్రధాన నిమజ్జన కార్యక్రమంలో చేశారని తెలిపారు. నిమజ్జనం ప్రశాంతంగా పూర్తి చేయడానికి పోలీసులు రెండురోజులు నిద్రలేకుండా పనిచేశారని, 9 డ్రోన్లు, 35 హైరైజ్డ్ భవనాలపై కెమెరాలను ఉపయోగించి నిఘా పెట్టడం వల్ల ఎప్పటికప్పుడు తమకు నిమజ్జన వివరాలు, పరిస్థితులను అంచనా వేయగలిగామని ఆనంద్ తెలిపారు. ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవ సమితి సభ్యుల సహకారంతో నిమజ్జనం ముందుగానే పూర్తిచేయగలిగామని, సెంట్రల్ జోన్ పోలీసులు, జీహెచ్ఎంసీ, రెవెన్యూ, విద్యుత్, ఆర్‌టీఏ, హెచ్ఎండీఏ వంటి వివిధ ప్రభుత్వ శాఖల అధికారుల మధ్య సమన్వయంతో నిమజ్జనం విజయవంతమైందని ఆనంద్ పేర్కొన్నారు. నిమజ్జన ఊరేగింపులో చిన్నపాటి గొడవలకు సంబంధించి 5 కేసులు నమోదయ్యాయని, మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన 170 మందిని, పిక్ పాకెటింగ్ కేసుల్లో మరికొందరిని పోలీసులు పట్టుకున్నారని చెప్పారు. టీజీఐసీసీసీ మల్టీ ఏజెన్సీ వార్ రూమ్‌లో అన్ని శాఖల అధికారులు కలిసికట్టుగా పనిచేస్తూ, సమస్యలను పరిష్కరించి నిమజ్జనానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా పోలీసులకు సహకరించారని సీపీ సీవీ ఆనంద్ పేర్కొన్నారు.కేరింతలు, నృత్యాలు, ఆటపాటలతో పాటు గణపతి బప్పా మోరియా నినాదాలతో ట్యాంక్‌బండ్ మారుమోగింది. హైదరాబాద్‌లో రెండురోజులపాటు అంటే సుమారుగా 40 గంటల నాటు చిన్న పెద్ద విగ్రహాల నిమజ్జనం ఏకధాటిగా కొనసాగింది.

# భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ప్రాజెక్టులు..

**హైదరాబాద్ :** తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత.. కాంగ్రెస్ ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేస్తోంది. ప్రధానంగా ప్రజలకు అవసరమైన త్రాగునీటి సరఫరాలాంటి మౌలిక సదూపాయాలకు పెద్దపీట వేస్తోంది. అందులో భాగంగా హైదరాబాద్ నగరానికి 20 టీఎంసీల అదనపు నీటిని తరలించడానికి, మూసీ పునరుజ్జీవనంకోసం జంట జలాశయాలను గోదావరి నీటితో నింపడానికి రూ. 7,360 కోట్ల వ్యయంతో గోదావరి తాగునీటి సరఫరా పథకం ఫేజ్-2%౮%3 ప్రాజెక్టుకు రేపు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు. ప్రస్తుతం హైదరాబాద్ తాగునీటి అవసరాలకు అన్ని సోర్సుల నుంచి 580 ఎంజీడీల నుంచి 600 ఎంజీడీల నీరు సరఫరా చేస్తున్నారు. 2030వ సంవత్సరం వరకు నీటి అవసరాలను దృష్టిలో పెట్టుకుని 300 ఎంజీడీల అదనపు జలాలను సరఫరా చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. గోదావరి నది నుంచి మొత్తం 30 టీఎంసీల నీరు వాడుకునే వెసులుబాటు ఉండటంతో.. అదనపు జలాల కోసం గోదావరి ప్రాజెక్టు ఫేజ్-2,3 లను రూపకల్పన చేసింది. 2027 సంవత్సరం వరకు.. హైదరాబాద్ నగర తాగునీటి డిమాండ్ 835 ఎంజీడీలకు పెరుగుతుంది. 2047 నాటికి ఈ సంఖ్య 1114 ఎంజీడీలుగా ఉండనుంది. అందులో భాగంగానే ఈ ప్రాజెక్టు పనులను ప్రారంభించనుంది. గోదావరి డ్రికింగ్ వాటర్ సప్లై పథకం ఫేజ్-1 కింద.. నగర ప్రజల నీటి అవసరాల కోసం ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి జలమండలి ఇప్పటికే 10 టీఎంసీల నీరు తరలిస్తోంది. తాజాగా పథకంలో రెండు దశల ద్వారా మల్లన్న సాగర్ రిజర్వాయర్ నుంచి మరో 20 టీఎంసీల నీరు వాడుకునే అవకాశం ఉంది. ఈ 20 టీఎంసీల్లో.. 17.5 టీఎంసీలు నగర ప్రజల తాగునీటి అవసరాలకు పోగా, మూసీ ప్రక్షాళనలో భాగంగా.. జంట జలాశయాలను పునరుజ్జీవనం చేసేందుకు మిగిలిన 2.5 టీఎంసీలను ఉపయోగించనున్నారు. ఈ ప్రాజెక్టు వల్ల రెండు లాభాలున్నాయి. ఒకటి హైదరాబాద్ ప్రజల దాహార్తి తీర్చడం, రెండోది.. మూసీ ప్రక్షాళన, జంట జలాశయాల పునరుజ్జీవం చెయ్యడం. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్ ను.. వాప్ కోస్ అనే కంపెనీ సిద్ధం చేసింది. ఇందులో పంప్ హౌజ్ లు, సబ్ స్టేషన్లు, మల్లన్న సాగర్ నుంచి ఘన్ పూర్ వరకు 3000 ఎంఎం డయా భారీ పైపు లైన్ నిర్మించనున్నారు. అంతే కాకుండా ఘన్ పూర్, శామీర్ పేట్ వద్ద 1170 ఎంఎల్డీల సామర్థ్యంతో నీటి శుద్ధి కేంద్రాన్ని (డబ్ల్యూటీపీ) నిర్మించనున్నారు. ఘన్ పూర్ నుంచి ముత్తంగి వరకు పంపింగ్ మెయిన్ నిర్మాణంతో పాటు.. ఇతర పనులు చేపట్టనున్నారు. రెండేళ్లలో ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. గోదావరి డ్రింకింగ్ వాటర్ సప్లై స్కీమ్ ఫేజ్ -2%౮%3 ద్వారా 300 ఎంజీడీల నీరు సరఫరా చేశారు.



# యూరియా కొరత..రైతులకు వ్యథ

రైతులకు సకాలంలో యూరియా అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి గుజ్జుల శంకర్ ఆరోపించారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభాని కంటే ముందే జిల్లాలో రైతులు సాగు చేస్తున్న సాగు విస్తీర్ణంపై అంచనా వేసి సకాలంలో రైతులకు యూరియా అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం అయ్యాని విమర్శించారు. సాగుకు సరిపడా యూరియాను రైతులకు అందిస్తే రోడ్ల పైకి ఎందుకు వస్తారని ప్రశ్నించారు. వర్షాకాల ప్రారంభంలోనే వ్యవసాయ శాఖ అధికారులు విస్తీర్ణంపై అంచనా వేసి ప్రభుత్వానికి పంపారా? పంపిన ప్రతిపాదనలకు అనుగుణంగా ప్రభుత్వం యూరియాను జిల్లాకు కేటాయించిందా? ప్రభుత్వం యూరియాను జిల్లాకు సరిపడినంత పంపించినా జిల్లా అధికార యంత్రాంగం రైతులకు పంపిణీ చేయడంలో విఫలమయిందా? అనే అంశాలపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. పాసుబుక్కు, ఆధార్ కార్డు ఉంటేనే యూరియా ఇస్తున్నారని ఇది చాలా దుర్మార్గమైన



చర్య అని కొందరు కృత్రిమ కొరత సృష్టించి బయట మార్కెట్లో అధిక ధరలకు విక్రయించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని వాటిని అడ్డుకట్ట వేసేందుకు సింగిల్ విండో కార్యాలయ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. అర్హులైన, పట్టాదారు పాసు పుస్తకం ఉన్న ప్రతి రైతుకు సాగుకు అనుగుణంగా యూరియాను పంపిణీ చేసే విధంగా ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని లేని పక్షంలో రైతులను కలుపుకొని ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# మార్కండేయనగర్ లడ్డూ రూ.75 వేలు

**వేలంలో లడ్డూను సొంతం చేసుకున్న పగిడిమర్రి ప్రవీణ్ కుమార్ నేత**

**గండిపేట్ : క్రైమ్ మిర్రర్** రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని మార్కండేయ నగర్ లో నవోదయ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన గణనాథుని లడ్డూని రూ.75 వేలకు పగిడిమర్రి ప్రవీణ్ కుమార్ నేత, కైవసం చేసుకున్నారు. వేలం పాటలోఅందరికంటే అధికంగా పాడి సొంతం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వీరాంజనేయ దేవాలయం కమిటీ అధ్యక్షులు గద్దె కృష్ణ, బస్తీ వెల్ఫేర్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు ఏర్వ సత్యనారాయణ, పగిడిమర్రి సూర్యనారాయణ,గద్దె యాదగిరి, వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు విడెం రమేష్, గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు రావుల నవీన్, ప్రధాన కార్యదర్శి, యాదగిరిభాస్కర్, నవోదయ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు కోట పవన్ కుమార్, స్థానికులు, పెద్దలు మునగపాటి విష్ణు, తిరునగర్ గోపాల్, తిరునగర్ లక్ష్మణ్, వర్కల చందు, శిరం దాస్ నరేందర్, కర్నాటి శ్రీనివాస్, శివ, మల్లేష్, భానుచందర్, సురేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# సబ్సిడీ వ్యవసాయ యంత్ర పరికరాలను సద్వినియోగం చేసుకోవాలి

**నూతనకల్( క్రైమ్ మిర్రర్):** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అందిస్తున్న సబ్సిడీ యంత్రాల కొరకు రైతులు దరఖాస్తులు చేసుకోవాలని మండల ఇన్చార్జి ఏవో మల్లారెడ్డి కోరారు.ఎస్సీ ఎస్టీ బీసీ అన్ని కులాల మహిళలకు 50 శాతం సబ్సిడీ జనరల్ కేటగిరీకి చెందిన పురుష రైతులకు 40 శాతం సబ్సిడీపై వర్తిస్తుందని తెలిపారు.వ్యవసాయ పరికరాలకు నేటి నుంచి నూతనకల్ మండలంలోని 4 క్లస్టర్ల రైతు వేదికల పరిధిలోని ఆయా గ్రామాల రైతులు అందరూ దరఖాస్తు చేసుకోవాలని కోరారు. నూతనకల్ మండలానికి.మంజూరైన వ్యవసాయ పరికరాల వివరాలు చేతితో లేదా బ్యాటరీతో నడిచే స్ప్రేయర్లు 182 యూనిట్లు, తైవాన్ పవర్ స్ప్రేయర్లు 28 యూనిట్లు,ట్రాక్టర్ తో నడిచే రోటవేటర్లు 8 యూనిట్లు, ట్రాక్టర్ తో విత్తనాలు ఎరువులు విత్తు పరికరాలు 2 యూనిట్లు, ట్రాక్టర్ తో నడిచే డిస్క్ హేరో,ఎంబీ ప్లవ్, కల్టివేటర్లు, కేజ్ వీల్స్, రోటో పడ్లర్ లు 12 యూనిట్లు,బండు ఫార్మ్ ఇంప్లిమెంట్స్ 1 యూనిట్, పవర్ విడర్లు 1 యూనిట్, బ్రష్ కట్టర్లు 02,పవర్ టిల్లర్లు 1,మొక్కజొన్న కంకులు వలుచు యంత్రము 1యూనిట్ మంజురయ్యాయి అని తెలిపారు.





## గుట్టల బేగంపేట్ వెల్ఫేర్ యూత్ అసోసియేషన్ లడ్డు వేలం పాట విజేతలు

**మాదాపూర్ క్రైమ్ మిర్రర్ :** మాదాపూర్ క్రైమ్ మిర్రర్ : గుట్టల బేగంపేట్ వెల్ఫేర్ యూత్ అసోసియేషన్ గణేష్ వారి ఆధ్వర్యంలో కొలువైన గణనాథుని వద్ద నిత్య పూజలు అందుకున్న లడ్డూ ప్రసాదం ల వేలం పాటలు పోటా పోటీగా నడిచాయి స్వామి వారి మొదటి లడ్డూ ఈరణ్ సురేష్ 51000/- రూపాయలు ల కు ఈరన్ సురేష్ దక్కించుకున్నారు. ఈ సందర్భంగా గుట్టల బేగంపేట్ వెల్ఫేర్ యూత్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం విఘ్నేశ్వర స్వామి నవరాత్రుల మహోత్సవం ను ఘనంగా భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నామని తెలియ జేశారు. స్వామి వారి లడ్డూ ప్రసాదం ను దక్కించుకున్న వారికి వారి కుటుంబ సభ్యులకు విఘ్నాలు తొలగించి విజయాలు సాధించేలా స్వామి వారి కృపా కటాక్షములు ఉండాలని ఆకాంక్షించారు. వారికి శాలువా లతో సత్కరించి అభినందనలు తెలిపారు. వేలంపాట పాడి తీసుకున్నారు. వారిని కమిటీ సభ్యులు శాలువా తో సత్కరించి, స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళల వారి కుటుంబ సభ్యులకు ఉండాలి అని ఆకాంక్షించారు.

## శివరాంపల్లి ప్రశాంత్ కాలనీలో రూ. 99000 వేలకు వినాయకుడి లడ్డూను దక్కించుకున్న ప్రవీణ్ రెడ్డి

**గండిపేట్ : క్రైమ్ మిర్రర్** :వినాయక చవితి ఉత్సవాల్లో గణనాథుని చేతిలోని నవరాత్రులు పూజలు అందుకున్న లడ్డు ( మహా ప్రసాదాన్ని ) సొంతం చేసుకుంటే తమకు శుభం కలుగుతుందని, అందుకోసమే ఈ వినాయకుడి లడ్డును పోటీపడి వేలంపాటలో దక్కించుకున్నానని ప్రవీణ్ రెడ్డి తెలిపారు. శనివారం రాత్రి శివరాంపల్లి ప్రశాంత్ కాలనీలో జై హనుమాన్ గణేష్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని లడ్డూను ప్రవీణ్ రెడ్డి దక్కించుకున్నారు. ఈ పోటీలో పలువురు భక్తులు పాల్గొనగా రూ 99000 వేలకు ప్రవీణ్ రెడ్డి కైవసం చేసుకున్నాడు. రెండవ లడ్డును ఏ అర్జున్ రెడ్డి రూ. 43000 వేలకు వేలంపాటలో దక్కించుకున్నాడు. ఈ వినాయకుడి లడ్డును తీసుకోవడం వల్ల భోగభాగ్యాలు దక్కుతాయని భక్తుల నమ్మకం. దీంతో భక్తులు ఎంతైనా వెచ్చించి వేలంలో లడ్డూను దక్కించుకోవడానికి పోటీ పడుతుంటారు. ఈ కార్యక్రమంలో జై హనుమాన్ గణేష్ ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు, భక్తులు కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## శ్రీ అక్షర స్కూల్ యాజమాన్యం వినాయక లడ్డును రూ.1,56,000/- కు కైవసం చేసుకుంది



**గండిపేట్ : క్రైమ్ మిర్రర్:**రాజేంద్రనగర్ పరిధిలోని లక్ష్మిగూడ హౌసింగ్ బోర్డు కాలనీలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన శ్రీ వినాయక స్వామి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన లడ్డూ వేలంపాట విశేషంగా జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానికులు, భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. భక్తి, భక్తుల మధ్య సాగే ఈ అద్భుతమైన వేలంపాటలో చివరికి శ్రీ అక్షర స్కూల్ యాజమాన్యం తరఫున డి. రమేష్ ముదిరాజ్ మరియు టి. కరుణాకర్ లడ్డును రూ. 1,56,000/- కు కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా లడ్డూ విజేతలు వినాయకుని ఆశీస్సులు అందరికీ కలగాలని ఆకాంక్షించారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, వినాయకుని ఆశీర్వాదంతో సమాజంలో ఐక్యత, సద్భావన పెరుగుతుందనీ, ఈ ఉత్సవాన్ని విజయవంతం చేసిన అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ వేలంపాటలో అనేక మంది పాల్గొని ఉత్సాహం నింపారు. చివరి క్షణాల్లో వేలం పోటీ ఉత్కంఠభరితంగా సాగి వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చింది.

## 13 ఏళ్ల సేవలకు గుర్తింపుగా ఉమాకాంత్ గారికి లడ్డు బహూకరణ

**గండిపేట్ : క్రైమ్ మిర్రర్:**రాజేంద్రనగర్ సర్కిల్ మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధి బాబుల్ రెడ్డి నగర్‌లోని క్రేజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ మండపం వద్ద విశేష ఘట్టం చోటుచేసుకుంది. సాధారణంగా ప్రతి సంవత్సరం జరిగే లడ్డు వేలంపాట ఈసారి ప్రత్యేకంగా రద్దు చేశారు. ఎందుకంటే గత 13 ఏళ్లుగా గణేష్ మండపానికి సేవలందిస్తున్న క్రేజీ యూత్ సభ్యుడు, మార్కండేయ నగర్ నివాసి ఉమాకాంత్ , ఈసారి లడ్డు కోసం ముందుకొచ్చారు. వచ్చే సంవత్సరం గణేష్ మండపం ఖర్చుల కోసం ?3,00,100 రూపాయలు కమిటీకి అందజేయాల్సిందిగా ఉమాకాంత్ కి, కమిటీ సభ్యులందరూ ఏకగ్రీవంగా లడ్డు కైవసం చేశారు. క్రేజీ యూత్ అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ ఉమాకాంత్ ఎప్పుడూ గణేష్ ఉత్సవాల్లో ముందుండి సహకరిస్తున్నారు. ఆయన సేవలకు గుర్తింపుగా ఈ నిర్ణయం తీసుకున్నాం. ఈ డబ్బులను పూర్తిగా సేవా కార్యక్రమాలకు వినియోగించబోతున్నాం అన్నారు. ఈ నిర్ణయంతో ఉత్సవ వాతావరణంలో ఆనందం వెల్లివిరిసింది. కమిటీ సభ్యులు, భక్తులు ఉమాకాంత్ ని అభినందించారు



# మౌలిక సదుపాయాలు కల్పిస్తా మంచిగా చదువుకోండి

- కస్తూరిబా విద్యార్థినులకు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి భరోసా
- 62 లక్షల వ్యయంతో అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన
- రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతి గృహాల మౌలిక వసతుల అభివృద్ధిలో రాజీ పడే ప్రసక్తే లేదు
- కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 07(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా మునుగోడు నియోజకవర్గంలోని నారాయణపురం మండల కేంద్రంలో ఉన్న కస్తూరిబా బాలికల పాఠశాలలో 62 లక్షల వ్యయంతో అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన అనంతరం పాఠశాల మొత్తం పరిశీలించారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ... విద్యార్థినుల సంఖ్యకు సరిపడా తరగతి గదులు, డార్మెటరీ హాల్స్, బాత్రూంలు, టాయిలెట్లు, ప్లే గ్రౌండ్ లాంటి మౌలిక సదుపాయాలు ఉన్నాయా అని ఆరా తీశారు... పాఠశాలలో ఎటువంటి సమస్యలు ఉన్నాయని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు... ప్రతి తరగతి గది, డార్మెటరీ హాల్ లను పరిశీలించి... విద్యార్థినుల సంఖ్యాకు సరిపడా అదనపు తరగతి గదుల నిర్మాణం, నూతన డార్మెటరీ హాల్స్ తో పాటు 12 మంది విద్యార్థినులకు ఒక్కో టాయిలెట్, బాత్రూమ్స్ చొప్పున ఉండేలా సరిపడా నిర్మిస్తామని హామీ ఇచ్చారు. కస్తూరిబా బాలికల పాఠశాల పరిసరాలని కలియ తిరుగుతూ ప్లే గ్రౌండ్ ఎలా ఉండాలి ఎటువైపు డార్మెటరీ హాల్స్ , అదనపు తరగతి గదులు ఉండాలనే అంశం పై సంబంధిత అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు.. ప్రభుత్వ విభాగానికి చెందిన ఇంజనీర్లు వేసిన ఇంజనీర్ ప్లానను పరిశీలించి.. విద్యార్థునుల భవిష్యత్తు కోసం మౌలిక సదుపాయాల అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రెడీ చేయించి పనులు మొదలు పెడతామన్నారు. ఇప్పటికే తన వ్యక్తిగత ఇంజనీరింగ్ బృందంతో ఎటువంటి మౌలిక సదుపాయాలు అవసరం అనే విషయాలను



స్వయంగా తెప్పించుకున్న ఎమ్మెల్యే ఆ వైపుగా అభివృద్ధి చేయడానికి ముందుకు వెళ్తున్నామన్నారు... రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతి గృహాల మౌలిక వ సతుల అభివృద్ధిలో రాజీ పడే ప్రసక్తి లేదన్నా ఆయన ఇప్పటికే మర్రిగూడెం కస్తూరిబాలో 1 కోటి 25 లక్షల రూపాయల సొంత నిధులతో 9 అదనపు తరగతి గదులు, 30 కి పైగా బాత్రూంలు, టాయిలెట్స్ నిర్మాణం తో పాటు సరిపడా ఆట స్థలాన్ని కూడా తయారు చేసి ఇస్తున్నామని గుర్తు చేశారు... మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలలు వసతి గృహాలలో మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయడానికి సాయ శక్తుల కృషి చేస్తున్నామన్నారు... ఎమ్మెల్యే వెంట స్థానిక నాయకులతోపాటు కస్తూర్బా సిబ్బంది, సంబంధిత శాఖ ఇంజనీర్ లు పాల్గొన్నారు...

# వసతిగృహాలలో ఉండే విద్యార్థుల ఆరోగ్యం పట్ల సిబ్బంది చాలా జాగ్రత్తగా ఉండాలి

**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 07(క్రైమ్ మిర్రర్):** ఓవైపు ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడానికి, ప్రభుత్వ బడులలో చదివే పేద విద్యార్థులను ప్రోత్సహించడానికి నగదు బహుమతులు, జ్ఞాపికలు అందిస్తూనే... మరోవైపు రెసిడెన్షియల్ పాఠశాలలు వసతి గృహాల్లో ఉండే విద్యార్థిని విద్యార్థులకు మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషి చేస్తున్నారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి. ఇప్పటికి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 18 రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఏ ఏ సమస్యలు ఉన్నాయనే అంశాలపై తన వ్యక్తిగత ఇంజనీర్ల బృందం తో పరిశీలన చేయించి నివేదిక తెప్పించుకున్నారు... ఆ నివేదిక ప్రకారము విద్యార్థిని విద్యార్థులకు మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం తన సొంత నిధులతో అదనపు తరగతి గదులు, నూతన బాత్రూంలు టాయిలెట్స్, కాంపౌండ్ వాల్ తోపాటు ప్లే గ్రౌండ్ క్లియరెన్స్ లాంటి పనులకు శ్రీకారం చుట్టారు. దాంట్లో భాగంగానే వీలైనప్పుడల్లా ప్రతి రెసిడెన్షియల్ పాఠశాల మరియు వసతి గృహాలను సందర్శించి విద్యార్థిని విద్యార్థులు ఎదురుకొంటున్న సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకుంటున్నారు... ఆ సమస్యల పరిష్కారం కోసం స్థానిక నాయకులతో పాఠశాల అభివృద్ధి కమిటీలు వేస్తూ అభివృద్ధి పనులను చేయిస్తున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపూర్ మండలంలోని మోడల్ స్కూల్ వసతి గృహాన్ని తనిఖీ చేశారు... విద్యార్థినులను వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు... వెంటనే స్థానిక నాయకులతో వసతి గృహ పాఠశాల అభివృద్ధి కమిటీ వేసి సమస్యల పరిష్కారం కోసం పని ప్రారంభించారు... అదేవిధంగా విద్యార్థిని విద్యార్థులకు క్రమశిక్షణ చాలా అవసరమని క్రమశిక్షణతో చదువుతూ ముందుకు వెళ్లాలని సూచించారు... విద్యార్థులకు వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత కూడా ప్రాధాన్యత ఇవ్వాలన్నారు... సీజనల్ వ్యాధుల సమయంలో ప్రతి విద్యార్థిని విద్యార్థులకు ప్రతివారం సి బి పి టెస్టులు నిర్వహించాలని, జ్వరాల పారిన పాడిన విద్యార్థినులకు ఇక్కడే మెరుగైన చికిత్స అందించి నయం అయిన తర్వాతే వారి ఇంటికి పంపించాలని సూచించారు... వసతి గృహాలలో ఉండే విద్యార్థులకు సరిపడా అదనపు తరగతి గదులు, బాత్రూంలు, టాయిలెట్స్, దోమలు రాకుండా మెష్ లాంటివాటి తోపాటు మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట స్థానిక నాయకులు మండలానికి చెందిన ముఖ్య నాయకులు పాల్గొన్నారు



## ఎస్సారెస్పీ నీటి విడుదల కార్యక్రమానికి తరలి రావాలి



**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** రైతులకు సాగునీరు అందించేందుకు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ నేడు(సోమవారం) ఎస్సారెస్పీ నీటిని విడుదల చేయమన్నారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఒక ప్రకటనలో ఆయన తెలియజేస్తూ రైతులకు సాగునీరు అందించి పంటలను కాపాడడానికి నేడు కొడకండ్ల బయన్న వాగు వద్ద ఎస్ఆర్ఎస్పి నీటిని విడుదల చేయనున్నారని, ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజాప్రతినిధులు రైతులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## వెలమ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**తుర్కయంజాల్, సెప్టెంబర్ 7:** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి రాగన్నగూడలోని వశిష్ట మోడల్ హైస్కూల్లో వెలమ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వెలమ అసోసియేషన్ అఖిల భారత అధ్యక్షుడు పాపారావు ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్క వ్యక్తి ఆరోగ్యంపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ముందస్తు పరీక్షలు చేయించుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చని సూచించారు. ఈ వైద్య శిబిరంలో భృంగి ఆస్పత్రి ఎండీ డా.శిరీష్ ఆధ్వర్యంలో ఆర్థో, గైనకాలజీ పరీక్షలు చేశారు. ఏఐఎన్‌యూ డా.ఎన్. శ్రీనివాస్ ఆధ్వర్యంలో యూరాలజీ, ఆండ్రాలజీ పరీక్షలు చేశారు. ఎంఎన్‌జే క్యాన్సర్ ఆస్పత్రి డా,డా. అనుదీప్ రావు ఆధ్వర్యంలో క్యాన్సర్ స్క్రీనింగ్, బ్రెస్ట్ క్యాన్సర్ పరీక్షలు చేసి, అవసరమైన సూచనలు చేశారు. లయన్ ఆస్పత్రి డా.ఎంఎస్ రెడ్డి ఆధ్వర్యంలో కంటి పరీక్షలు, డా.సాయి ప్రశాంతి ఆధ్వర్యంలో దంత పరీక్షలు నిర్వహించారు. పొనగోటి రవీందర్‌రావు ఈ వైద్య శిబిరాన్ని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో వెలమ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సీహెచ్ మీనేందర్ రావు, జూపల్లి వెంకటేశ్వరరావు, బోయినపల్లి కిషన్ రావు, పొనుగంటి దామోదర్ రావు తదితరులు పాల్గొన్నారు.



# అందరి సహకారంతోనే గణేశ్ నవరాత్రి ఉత్సవాలు విజయవంతం..

■ రాజేంద్రనగర్ సర్కిల్లో గణేష్ ఉత్సవాలను నిర్వహించేందుకు అధికారుల పూర్తి సహకారం..

■ హర్షం వ్యక్తం చేసిన భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్

**గండిపేట్ : క్రైమ్ మిర్రర్** అందరి సహకారంతోనే గణేశ్ నవరాత్రి ఉత్సవాలు విజయవంతమయ్యాయని,నిమజ్జన శోభాయాత్ర ప్రశాంతంగా పూర్తయ్యిందని.భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ అన్నారు.ఈ సందర్భంగా ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ మాట్లాడుతూ…నెల రోజులకుపైగా ఏర్పాట్ల కోసం శ్రమించిన జీహెచ్ఎంసీ, లక్ట్రికల్, పోలీస్, ట్రాఫిక్, ఆర్అండ్‌బీ, వాటర్ వర్క్స్,హెల్త్, ఐఅండ్‌పీఆర్, శానిటేషన్ తదితర అన్ని విభాగాల అధికారులు,సిబ్బందికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో గణేష్ ఉత్సవాలను ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా నిర్వహించడంలో అధికారులు చూపిన చొరవ మరువలేనిదని వై.శ్రీధర్ తెలిపారు.ఈ మేరకు అన్ని శాఖల అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని పత్తికుంట,పల్లె చెరువు వంటి ప్రధాన చెరువులతో పాటు ఇతర ప్రాంతాలలో నిమజ్జన ఏర్పాట్లను అధికారులు నిర్వహించడంలో సఫలీకృతం అయ్యారని అన్నారు.ఈ మేరకు సర్కిల్,జలమండలి, విద్యుత్,రెవెన్యూ,పోలీసు వంటి ప్రధాన శాఖలతో పాటు ఇతర అధికారులు సైతం పూర్తి సహాయ సహకారాలను అందించడంలో



అధికారులు చూపిన చొరవను కొనియాడారు.ఇదే స్ఫూర్తితో ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవడంతో పాటు శాంతియుత వాతావరణంలో ఉత్సవాలను జరుపుకోవడం ఆనందంగా ఉందని అన్నారు.ప్రతి సంవత్సరం ఇదే స్ఫూర్తితో ఉత్సవాలను జరుపుకుంటామని అన్నారు.ఈ మేరకు ప్రతి ఏడాది అధికారులు సహాయ సహకారాలు అందించి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆకాంక్షించారు.ప్రధానంగా పోలీసు శాఖ నుంచి అన్ని రకాల సహాయ సహకారాలను అందించి ఉత్సవాలను ఘనంగా శాంతియుతంగా పూర్తిచేసేలా సహాయ సహకారాలు అందాయని కొనియాడారు.ఈ మేరకు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి,డిసిపి శ్రీనివాస్,లకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు…….

# మునుగోడు నియోజకవర్గంలో ఏ ఒక్కరు కూడా కంటి సమస్యతో బాధపడొద్దు

**సంస్థాన్ నారాయణపూర్%శీ%, సెప్టెంబర్ 07(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా మునుగోడు నియోజకవర్గం సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలో 8వ విడత ఉచిత వైద్య శిబిరాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి. నియోజకవర్గంలో ఏ ఒక్కరు కూడా కంటి సమస్యతో బాధపడొద్దనే ఆలోచనతో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాలకు భారీ స్పందన వస్తోంది..మునుగోడు నియోజకవర్గంలో ఇప్పటికే నిర్వహించిన 7 ఉచిత కంటి వైద్య శిబిరాలలో 4827 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి 1116 మందికి కంటి ఆపరేషన్లు సక్సెస్ ఫుల్ గా పూర్తి చేశారు. సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలో నిర్వహించిన 8 వ విడత ఉచిత కంటి వైద్య శిబిరానికి మండలంలోని 28 గ్రామ పంచాయతీల నుండి 50 సంవత్సరాల పైబడిన వారు పెద్ద




సంఖ్యలో వచ్చి తమకండ్లను పరీక్షించుకున్నారు… కంటి పరీక్షలు నిర్వహించిన అనంతరం ఆపరేషన్లకు ఎంపికైన వారిని వెంటనే బస్సులలో హైదరాబాద్ కు తరలించారు..దకోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫీనిక్స్ ఫౌండేషన్ శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఈ ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ అసోసియేషన్ విఘ్నేశ్వరుని లడ్డువేలం పాటల విజేతలు.

మాదాపూర్ క్రైమ్ మిర్రర్ : మాదాపూర్ డివిజన్ హార్టిన్ భాస్తి లో ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ గణేష్ వారి ఆధ్వర్యంలో కొలువైన గణనాధుని వద్ద నిత్య పూజలు అందుకున్న లడ్డూ ప్రసాదం ల వేలం పాటలు పోటా పోటీగా నడిచాయి స్వామి వారి మొదటి పెద్ద లడ్డూ ను ఈరన్ గణేష్ , సాయి 5,15001/- ల కు ఈరన్ గణేష్, సాయి దక్కించుకున్నారు. అదేవిధంగా కలశం చెంబును 1,20,001/- ల కు ఈరన్ రాజు,జ్ఞానేశ్వర్ కైవాసం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సీ వెల్ఫేర్



అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం విఘ్నేశ్వర స్వామి నవరాత్రుల మహోత్సవం ను ఘనంగా భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నామని తెలియ జేశారు. స్వామి వారి లడ్డూ ప్రసాదం ను దక్కించుకున్న వారికి వారి కుటుంబ సభ్యులకు విఘ్నాలు తొలగించి విజయాలు సాధించేలా స్వామీ వారి కృపా కటాక్షములు ఉండాలని ఆకాంక్షించారు. వారికి శాలువా లతో సత్కరించి అభినందనలు తెలిపారు. వేలంపాట పాడి తీసుకున్నారు. వారిని కమిటీ సభ్యులు శాలువా తో సత్కరించి, స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళల వారి కుటుంబ సభ్యులకు ఉండాలి అని ఆకాంక్షించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు అధిక ప్రాధాన్యత

**క్రైమ్ మిర్రర్,మంగపేట:** కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సంక్షేమ పథకాలు మహిళల పేరిట అమలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్ద పీట వేస్తుందని ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగా కళ్యాణి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు మద్దాల నాగమణి ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయగా ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగా కళ్యాణి హాజరై మాట్లాడుతూ త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికలలో మహిళలు సత్తా చాటేందుకు సిద్ధంగా ఉండాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించి స్థానిక ఎన్నికలో గెలుపే లక్ష్యంగా పని చెయాలని అన్నారు. అనంతరం మహిళా కాంగ్రెస్ నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల మహిళా అధ్యక్షురాలిగా శానం నిర్మల, ప్రధాన కార్యదర్శిగా చింతా చంద్రావతి నియమించారు. నూతనంగా ఎన్నికైన వారిని రేగా కళ్యాణి,జిల్లా అధ్యక్షురాలు మద్దాల నాగమణి



శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మైల జయరాం రెడ్డి, పార్టీ నాయకులు అయ్యోరి యాణయ్య, చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, పూజారి సురేంద్ర బాబు, చాదా మల్లయ్య, సురేష్, సిద్ధంశెట్టి వైకుంఠం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ మాల మహానాడు మంథని నియోజకవర్గం ఇంచార్జిగా 'కందుగుల రాజన్న'

**రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆధ్వర్యంలో**



**క్రైమ్ మిర్రర్, మంథని నియోజకవర్గం:**జాతీయ మాల మహానాడు జాతీయ అధ్యక్షులు అద్దంకి దయాకర్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆధ్వర్యంలో కాటారం మండలంకు చెందిన కందుగుల రాజన్న ను మంథని నియోజకవర్గం ఇంచార్జీగా ప్రకటించడం జరిగినది. నూతనంగా నియమితులైన రాజన్నకు మంథని పట్టణంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మాల మహానాడు కమ్యూనిటీ హాల్ లో రాష్ట్ర ఉపాధ్యక్షులు నూకల బాణయ్య చేతుల మీదుగా నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కందుగుల రాజన్న మాట్లాడుతూ...ఈ నెల 8 సోమవారం రోజున మంథని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాల సామాజిక వర్గానికి జరిగిన రోస్టర్



విధానం రద్దు చేయాలని వినతి పత్రం అందజేయడం జరుగుతుందని అన్నారు. త్వరలో జాతీయ మాల మహానాడు నియోజకవర్గం, డివిజన్, మండల కమిటీలను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం నాయకులు అప్పాల పోచమల్లయ్య, టీం అధ్యక్షులు నూకల శంకర్, మండల అధ్యక్షులు జంజర్ల రాజు, ఎరుకల ప్రవీణ్, బండి రాజయ్య, కొవ్వూరి రాజలింగు, కొవ్వూరి వేణు ప్రసాద్, పసుల పోచయ్య, బొడ్డేల్లా రవి, ఆర్ల జ్ఞాని, డికొండ లక్ష్మణ్, జంజర్ల శ్రీనివాస్, ఆర్ల సందీప్, లింగాల సురేష్, నవ రమేష్, రావుల మొగిలి, వెంకటేష్ లు పాల్గొన్నారు.

# విఘ్నేశ్వర స్వామి లడ్డు వేలం పాట 3,52,000 కు నాగేశ్వర్ గౌడ్ కైవసం..

**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** మియాపూర్ యూత్ అసోసియేషన్ అధ్వర్యంలో నిర్వహించిన గణపతి నవరాత్రి ఉత్సవాల్లో మియాపూర్ వాస్తవ్యులు, ఓ బి సి అధ్యక్షుడు రంగారెడ్డి జిల్లా అర్బన్ రాచమల్ల నాగేశ్వర్ గౌడ్ లడ్డు వేలం పాటలో 3,52,000 రూపాయలకు దకించుకున్నారు.లడ్డూ ను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ చేతుల మీదుగా అందుకొన్నారు. మరోక లడ్డూ లక్కీ డ్రా లో కలల్ శుభాన్ గౌడ్ కి రావటం జరిగింది.ఈ కార్యక్రమంలో బందారు రాంచందర్ ముధిరాజ్,రాచమల్ల వెంకటేష్ గౌడ్, వీరమల్ల వీరేందర్ గౌడ్, బందారు అశోక్ ముధిరాజ్, రాచమల్ల కృష్ణ గౌడ్, వీరమల్ల ప్రవీణ్ గౌడ్, వీరమల్ల ప్రశాంత్ గౌడ్, తాండ్ర రాజు గౌడ్, లక్ష్మీనారాయణ ముధిరాజ్,బందారు గోపాల్ ముధిరాజ్,రాచమల్ల భాస్కర్ గౌడ్,యెల్లంకి శ్రీనివాస్ గౌడ్, ఎలియాస్ షరీఫ్,బందరు మోహన్ ముధిరాజ్,బందారు మహేందర్ ముధిరాజ్, తాండ్ర రాంచందర్ గౌడ్,మన్నె సురేష్ ముధిరాజ్, మన్నె విజయ్ ముధిరాజ్, బందారు శ్రీనివాస్ ముధిరాజ్, కందికొండ శ్రీనివాస గౌడ్,తాండ్ర శంకర్ గౌడ్,తాండ్ర రమేష్ గౌడ్, మునికొండ రాజు,శ్రీశైలం ముధిరాజ్, మన్నె నరేందర్ ముధిరాజ్, తధితరులు పాల్గొన్నారు.





## 75, 000/- వేలకు లడ్డూను కైవసం చేసుకున్న శ్రీనివాస్ యాదవ్....

**మాదాపూర్ క్రైమ్ మిర్రర్ :** మాదాపూర్ డివిజన్ గుట్టల బేగంపేట్ లో ని గుట్టల బేగంపేట్ యూత్ అసోసియేషన్ గణేష్ వారి ఆధ్వర్యంలో కొలువైన గణనాధుని వద్ద నిత్య పూజలు అందుకున్న లడ్డూ ప్రసాదం ల వేలం పాటలు పోటా పోటీగా నడిచాయి స్వామి వారి లడ్డూ ను శ్రీనివాస్ యాదవ్ 75,000/- రూపాయలకు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా గుట్టల బేగంపేట్ యూత్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం విఘ్నేశ్వర స్వామి నవరాత్రుల మహోత్సవం ను ఘనంగా భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నామని తెలియ జేశారు. స్వామి వారి లడ్డూ ప్రసాదం ను దక్కించుకున్న వారికి వారి కుటుంబ సభ్యులకు విఘ్నాలు తొలగించి విజయాలు సాధించేలా స్వామి వారి కృపా కటాక్షముల ఉండాలని ఆకాంక్షించారు. వారికి శాలువా లతో సత్కరించి అభినందనలు తెలిపారు. వేలంపాట పాడి తీసుకున్నారు. వారిని కమిటీ సభ్యులు శాలువా తో సత్కరించి, స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళల వారి కుటుంబ సభ్యులకు ఉండాలి అని ఆకాంక్షించారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సత్కారం

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 07 (క్రైమ్ మిర్రర్) :** సమాజంలోని ప్రతి వ్యక్తిని తీర్చిదిద్దే వృత్తి ఉపాధ్యాయ వృత్తే నని, అలాంటి ఉపాధ్యాయులను సత్కరించడం తమకు దక్కిన అపూర్వ గౌరవమని లయన్స్ క్లబ్ 320 బి డిస్ట్రిక్ గవర్నర్ లయన్ సెల్వ సాయిరాం రాజు అన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ సభ్యులుగా ఉన్న 25 మంది ఉపాధ్యాయులను లయన్స్ భవన్ లో జరిగిన కార్యక్రమంలో సత్కరించారు. ఈ సందర్భంగా వారికి మెమెంటోలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో మారుతున్న తల్లిదండ్రుల ధోరణిలు ఆందోళనకు గురిచేస్తున్నాయన్నారు. గతంలో విద్యార్థులను అన్ని విధాలుగా తీర్చిదిద్దేందుకు అవసరమైతే దండించేవారని తన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కానీ నేడు పిల్లలను ఏమాత్రం దండించిన తల్లిదండ్రులు ఉపాధ్యాయులపై ఆగ్రహాన్ని వ్యక్తం చేయడం ఆందోళన కలిగించే విషయం అన్నారు. విద్యార్థులను సన్మార్గంలో నడిపించే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్న విషయాన్ని అందరూ గుర్తిస్తే మంచిదని హితవు పలికారు. లయన్ దీపక్ బట్టాచార్య మాట్లాడుతూ గురువుల స్థానం ఎప్పుడు దేవుడి కంటే మొదటి స్థానం ఉంటుందని అభిప్రాయపడ్డారు. డిస్ట్రిక్ కౌన్సిల్ లయన్ వినోద్ జాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ లయన్స్ క్లబ్ ల ప్రతినిధులు పాల్గొన్నారు.



# భూమికి రైతుకు మధ్య భావోద్వేగ అనుబంధం ఉంటుంది అది విడదీయలేనిది





కేంద్రంలో కలిశారు... ఓ ఆర్ ఆర్ నుండి ట్రిబుల్ ఆర్ మధ్యలో ఉండాల్సిన దూరము ఒక్కో ప్రాంతంలో ఒక్కో రకంగా సెట్ చేశారని, చౌటుప్పల్ మునుగోడు నియోజకవర్గానికి వచ్చేసరికి ఆ రెండు రహదారుల మధ్య ఉన్న దూరాన్ని తగ్గించి అలైన్మెంట్ ఫైనల్ చేస్తున్నారని... వేరే చోట ఎంత దూరమైతే ఉన్నదో ఇక్కడ కూడా అంత దూరంలోనే ట్రిబుల్ ఆర్ అలైన్మెంట్ వచ్చేలా చర్యలు తీసుకోవాలని రాజ్ గోపాల్ రెడ్డి కి విన్నవించారు... చౌటుప్పల్ పట్టణంలో ఉన్న ప్రముఖ పరిశ్రమలకు లాభం చేకూర్చడానికే అలైన్మెంట్ మార్చారని విమర్శించారు... పరిశ్రమల యాజమాన్యాలకు మేలు చేయడానికి వందల మంది రైతుల వ్యవసాయ భూములు కోల్పోతున్నమని ఆవేదన చెందారు... ట్రిబుల్ ఆర్ దక్షిణ భాగంలో మునుగోడు నియోజకవర్గం నుండి అత్యధికంగా రైతులు నిర్వాసితులవుతున్నారని , నేను కూడా రైతు కుటుంబం నుండి వచ్చానని రైతులు పడుతున్న కష్టాన్ని కనులారా చూశానని భూమికి రైతుకు మధ్య ఒక భావోద్వేగా అనుబంధం ఉంటుందని అన్నారు.. ట్రిబుల్ ఆర్ ఉత్తర భాగం అలైన్మెంట్ ను టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే ఫైనల్ చేశారని.. ఉత్తర భాగంలో భూములు కోల్పోతున్న నిర్వాసిత రైతులు కేంద్ర ప్రభుత్వం దృష్టికి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారని గుర్తు చేశారు... దక్షిణభాగం అలైన్మెంట్ ప్రకటించే సందర్భంలో ఈ అలైన్మెంట్లో భూములు కోల్పోతున్న సంబంధిత శాసనసభ్యుల కు సమాచారం అందించి వారి సలహాలు సూచనలు తీసుకుంటే బాగుండేదని అభిప్రాయపడ్డారు... అలైన్మెంట్ ప్రకటన మీలాగే నేను కూడా పేపర్లో చూశానని చెప్పారు... నిర్వాసితులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్న ఉన్నతాధికారుల దృష్టికి ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్తానని, అవసరమైతే కేంద్ర ప్రభుత్వంలో ఉన్న కేంద్ర మంత్రి గట్కరితో కూడా మాట్లాడతానని హామీ ఇచ్చారు... మీకు న్యాయం జరిగేంతవరకు శాసన సభ్యునిగా మీతో పాటు కలిసి పోరాడుతానని తెలిపారు..ఎమ్మెల్యే ని కలిసిన వారిలో నారాయణపూర్ మండలానికి చెందిన పలు గ్రామాల రైతులు, గట్టుప్పల్ మండలానికి చెందిన పలు గ్రామాల రైతులు ఉన్నారు

# సెప్టెంబర్ 9న జాబ్ మేళా నిర్వహణ .... జిల్లా ఉపాధి అధికారి శ్రీరామ్

**ఖమ్మం రిలయన్స్ నిప్పాన్ లైఫ్ ఇన్సూరెన్స్ లో 25 ఉద్యోగాలకై జాబ్ మేళా నిర్వహణ**



**ఖమ్మం(క్రైమ్ మిర్రర్):** జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగం ఖమ్మం రిలయన్స్ నిప్పాన్ లైఫ్ ఇన్సూరెన్స్ లో ఉద్యోగాలు కల్పించుటకు సెప్టెంబర్ 9న మంగళవారం ఉదయం 10.00 గంటలకు గాంధీ చౌక్ లోని కోటక్ మహేంద్ర బ్యాంక్ పైన గల రిలయన్స్ నిప్పాన్ లైఫ్ ఇన్సూరెన్స్, ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి కొండపల్లి శ్రీరామ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఢఖమ్మం జిల్లాలో పని చేసే విధంగా రిలయన్స్ నిప్పాన్ లైఫ్ ఇన్సూరెన్స్ లో రిలేషన్ షిప్ మేనేజర్ పోస్టులకు ఏదేని డిగ్రీ అర్హత గల 18 నుండి 45 సంవత్సరాల వయస్సు గల యువతీ, యువకులు అర్హులని, ఎంపికైన వారికి వేతనం 20 వేల నుండి 50 వేల వరకు ఉంటుందని అన్నారు. మొత్తం 25 ఉద్యోగాల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు అర్హత గల యువతీ, యువకులు హాజరు కావాలని జిల్లా ఉపాధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయం, ఖమ్మంచే జారీ చేయనైనది.

# డివైడర్ ఢీకొని యువకుడి మృతి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :**ద్విచక్ర వాహనం అదుపు తప్పి డివైడర్ను ఢీకొని యువకుడు మృతి చెందిన ఘటన బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బాలాపూర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం యాకత్ పుర రామచంద్ర నగర్ లో నివాసం ఉండే సయ్యద్ జాకీ తండ్రి సయ్యద్ అనాజ్ వయస్సు 20 ఆక్సిజన్ హాస్పిటల్ లో పనిచేస్తున్నాడు. ఆదివారం ఉదయం విధులు ముగించుకుని పల్సర్ బైక్ పై మిత్రునితో షాహినగర్ నుండి బార్కాస్ వైపు వెళ్తున్న క్రమంలో ద్విచక్ర వాహనం స్కిడ్ కావడంతో డివైడర్ను ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డ సయ్యద్ జాకీ ని సమీపంలోని హాస్పిటల్కు తరలించగా పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందాడని తెలపడంతో కేసు నమోదు చేసుకున్న దర్యాప్తు చేపడుతున్నట్లు ఇన్స్పెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# పోచమ్మ గుడి నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించిన దంటిక అశోక్ యాదవ్

**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 07(క్రైమ్ మిర్రర్):**యాదాద్రి భువనగిరి జిల్లా రుద్రవెల్లి గ్రామం, బీబీనగర్ మండలంలోని పోచమ్మ గుడి నూతన నిర్మాణానికి సంస్థాన్ నారాయణపురం మండలం మహ్మదాబాద్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఓబీసీ సంయుక్త కార్యదర్శి దంటిగా అశోక్ యాదవ్ 10,177 రూపాయల ఆర్థిక సహాయాన్ని రుద్రవెల్లి గ్రామ పోచమ్మ గుడి కమిటీ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవాలయ నిర్మాణానికి నా వంతుగా సహాయం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రతి గ్రామాలలో పురాతన దేవాలయాలను నిర్మాణం చేయడానికి నా సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.






# జిపిఓ పోస్టుల నియామకాన్ని రద్దు చేయాలి

■ ప్రకటన విడుదల చేసి భర్తీ చేయాలి
■ ఖమ్మం లో నిరుద్యోగుల నిరసనలు

**ఖమ్మం(క్రైమ్ మిర్రర్):** కాంగ్రెస్ ప్రభుత్వం అట్టహాసంగా చేపట్టిన జిపిఓ పోస్టుల నియామకాన్ని ఖమ్మం జిల్లా నిరుద్యోగులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఇది నిరుద్యోగులను మోసం చేయడమేనని ఆరోపిస్తూ ఖమ్మం జిల్లా గ్రంధాలయం ఎదుట పెద్ద ఎత్తున నిరసనకు దిగారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి జిల్లా మంత్రులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. 10,954 పోస్టులను నిరుద్యోగులతో భర్తీ చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు మాట మార్చిందని ఇప్పటికే ఉద్యోగాలు ఉన్న వీఆర్‌వి వీఆర్వోలకు మళ్లీ నియామక పత్రాలు ఇవ్వడాన్ని నిరుద్యోగులు తప్పుపడుతున్నారు. ఉద్యోగులకే ఉద్యోగాలు ఇచ్చి తాము కొత్త ఉద్యోగాలు ఇచ్చినట్టుగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రచారం చేసుకుంటుందని ఆరోపించారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్లకు నియామక పత్రాలు ఇచ్చి తామే ఉద్యోగాలు ఇచ్చినట్టుగా కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పుకుంటుందని మండిపడ్డారు.



కాంగ్రెస్ ప్రభుత్వం పై నిప్పులు చెరిగిన ఖమ్మం జిల్లా నిరుద్యోగులు తక్షణమే 6000 జీపీఓ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులతోనే ఆ ఉద్యోగాలు భర్తీ చేయాలని నినాదాలు చేశారు. జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఖాళీగా ఉన్నటువంటి ప్రభుత్వ ఉద్యోగాలను ఓ క్రమ పద్ధతిలో భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమాన్ని కొండలరావు ఆధ్వర్యంలో కొనసాగించారు.

# మృతుల కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం

నాంపల్లి మండల మాజీ రైతు బంధు సమితి అధ్యక్షుడు ఏడు దొడ్ల రవీందర్ రెడ్డి

**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** నాంపల్లి మండల పరిధిలో గల స్వాములవారి లింగోటం గ్రామానికి చెందిన తల్లోజు ధనయ్య చారి ఈ రోజు ఆకస్మికంగా మరణించడంతో విషయం తెలుసుకున్న నాంపల్లి మండల మాజీ రైతు బంధు సమితి అధ్యక్షుడు ఏడుదొడ్ల రవీందర్ రెడ్డి గారు ధనయ్య పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యాన్ని కల్పించి ప్రస్తుత అంత్యక్రియల నిమిత్తం 10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం

లక్ష్మణాపురం గ్రామానికి చెందిన దెప లలితమ్మ అనారోగ్యంతో మరణించడంతో లలితమ్మ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్య క్రియల నిమిత్తం 10000 రూపాయలను ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు మాజీ ఎంపిటిసి బెక్కం రమేష్,



మాజీ ఉప సర్పంచ్ చెవుల రఘుమా రెడ్డి, ఆవుల వెంకటయ్య, నలపు వెంకటేశ్వర్లు, గడ్డి పుల్లయ్య తదితరులు ఉన్నారు.



## భారత ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బిజెపి నాయకులు

**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 07(క్రైమ్ మిర్రర్):** దీపావళి కానుకగా భారత ప్రధాని నరేంద్ర మోడీ జీఎస్టీ స్లాబ్ రేట్లు గణనీయంగా తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయానికి నిత్యవసర వస్తువులతో పాటు ఎలక్ట్రానిక్ వస్తువులు అయినటువంటి టీవీలు ఫ్రిజ్లు ఆటోమొబైల్ సంబంధించిన కార్లు కమర్షియల్ వాహనాల మీద జిఎస్టిని గణనీయంగా తగ్గించి అంత్యోదయ యోజన సిద్ధాంతానికి అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటున్న భారత ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి భారతీయ జనతా పార్టీ సంస్థాన్ నారాయణపురం మండల శాఖ అధ్యక్షులు సుర్వీరాజు గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు దాసోజు వెంకటాచారి, జిల్లా నాయకులు భాస్కర నరసింహ, నందగిరి జగత్, మండల ప్రధాన కార్యదర్శి బండమీది కిరణ్, నాయకులు గొల్లూరి యాదగిరి, ఉప్పాగుల గిరిబాబు గౌడ్, గుండె మల్లేష్ యాదవ్, శికిలమెట్ల వెంకటేష్, శ్రీనివాస్ గౌడ్, బోడ శివ, మొగుదాల స్వామి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జాగృతిలో కోల శ్రీనివాస్

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు కల్వకుంట్ల కవిత సమక్షంలో తెలంగాణ జాగృతిలో చేరిన తెలంగాణ రాష్ట్ర పూసల సంఘం అధ్యక్షులు కోల శ్రీనివాస్. బీసీల 42 శాతం రిజర్వేషన్, కుల గణన, బీసీలకు రాజ్యాధికారం రావాలనే ఆకాంక్షతో పోరాటం చేస్తూ సంచార జాతులకు డిఎన్టి సర్టిఫికెట్ ఇవ్వాలని శాసన మండలి లో కవిత మాట్లాడడం మా జీవితాలకు ఒక ఆశ భావాన్ని కల్పిస్తుందని అంతేకాకుండా రాజకీయంగా మీరు చేస్తున్న పోరాటానికి మేము మద్దతుగా సామాజిక తెలంగాణ బహుజన తెలంగాణ గా భావించి తెలంగాణ జాగృతిలో చేరడం జరిగిందని కోల శ్రీనివాస్ తెలిపారు.



## హయత్‌నగర్‌లో మహాగణపతి లడ్డూ వేలం ఘనంగా



**హయత్‌నగర్ (క్రైమ్ మిర్రర్):** సూర్యనగర్ కాలనీలో వినాయక నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ క్రమంలో శనివారం జరిగిన మహాగణపతి లడ్డూ ప్రసాదం వేలంపాట విశేష ఆకర్షణగా నిలిచింది. భక్తులు, కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొని భక్తి శ్రద్ధలతో గణనాథుడి ఆశీస్సులు అందుకున్నారు. ఈ వేలంలో కాలనీ అధ్యక్షులు ఐతగోని యాదగిరి గౌడ్, వాణి దంపతులు పోటీ పడి లడ్డూను కైవసం చేసుకున్నారు. గణపతి ఆశీస్సులతో తమ కుటుంబం, కాలనీ అభివృద్ధి, సమాజ శ్రేయస్సు కోసం ఈ ప్రసాదాన్ని తీసుకోవడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. వేలంపాట సందర్భంగా కాలనీ కమిటీ సభ్యులు, స్థానికులు, భక్తులు గణపతి నామస్మరణతో ఉత్సాహంగా పాల్గొన్నారు. డప్పులు, హారతులతో జరిగిన ఈ కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగి, భక్తులను ఆకట్టుకుంది.

## స్నేహితుడి కుటుంబానికి అండగా తోటి విద్యార్థులు

45 వేలు ఆర్థిక సహాయం అందజేత

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** స్నేహితుని కుటుంబానికి అండగా తోటి విద్యార్థులు నిలిచారు. మునుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2002 - 2003 బ్యాచ్ కి చెందిన కొండాపురం గ్రామానికి చెందిన గడ్డం మహేష్ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందారు..విషయం తెలుసుకున్న తోటి విద్యార్థులు 45 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి అండగా నిలిచారు..కుటుంబానికి భవిష్యత్ లో కూడా అండగా ఉంటామని బరోసా నిచ్చారు..

